# తొలిరాత్రి ఏం జరిగిందంటే...

**అడల్ట్స్ ఓన్లీ కథ**

**A**

''తొలిరాత్రి ఏం జరుగుతుంది?'' అంది పద్మిని టీవీలో వస్తున్న సినిమాలోని ఓ సన్నివేశం చూస్తూ.

పద్మిని వయసు పదేళ్లు. ప్రశ్న వయసుకు మించింది. జవాబు చెప్పాలంటే ఇప్పుడు అనుపమకు చెడ్డ ఇబ్బందిగా వుంది. అనుపమ పద్మినికి అత్త వరుసవుతుంది. అనుపమ భర్త కమలాకర్ పద్మిని మేనమామ. కానీ వాళ్ల ఇంట్లోనే వుంటాడు. చిన్నప్పటి నుంచి కమలాకర్ ఆ ఇంట్లో పెరిగాడు.

పద్మిని తన ప్రశ్నకు బదు వ్వలేదని అత్తవైపు చూసింది. ముందు అనుపమ ఆ ప్ర వినసట్టు నటించింది.

కానీ పద్మిని మొండి పిల్ల. త్తని మళ్లీ అడిగింది అదే ప్రశ్న.

''తొలిరాత్రి అంటే ఏంటనుకు ున్నావ్?'' అంది అనుపమ ఏదో ఒక విధంగా ప్రశ్నని దారి మళ్లించాల ద్దేశ్యంతో.

''తొలి అంటే మొదటి..మొద రాత్రి.. పెళ్లయ్యాక తెల్లబట్టల్లో వాళ్లిద్దరూ మెడలో పూలదండలు వేసు మంచం పైన కూర్చుంటారు. పెళ్లి కూతురు పాలు పట్టుకుని వస్తుంది అప్పుడు ఒక పాట పాడుకుంటారు. ఒకరినొకరు గట్టిగా కావలించుకుం రు. ఆ తరువాత సీన్ కట్టవుతుంది. ఎప్పుడూ అంతే! అసలు ! బా తొలిరాత్రి?'' అంది పద్మిని.

'అబ్బో.. దీని బుర్ర భలే షార్ప్. నితో జాగ్రత్తగా వుండాలి' అని మనసులో అనుకుని, ''అంతే ద్మినీ.. అలా పాలు తాగి, పళ్లు తిని, పాట పాడి నిద్దరోతారు'' అంది అనుపమ.

''అబద్ధం అనుకుంటా..'' అం పద్మిని.

''ఎందుకలా అనుకుంటున్నావ్'' అంది అనుపమ కంగారుగా.

''సమ్‌థింగ్.. ఏదో జరుగుతుం నాకు తెలుసు. ఏం జరుగుతుంది? అది నువ్వు చెప్పాలి'' అంది ఆ పిల్ల.

'ఇదెక్కడి గోలరా బాబూ.. దీ ఎలా సమాధానం చెప్పాలి?' అనుకుని బుర్రగోక్కుం అనుపమ.

''నేను చెప్పిందే నిజం'' అంది ళ్లీ.

''కాదంటున్నానా! నేను చూశా . వేరే ఏదో జరిగింది'' అంది పద్మిని.

నెత్తిన బాంబు పేలినట్టు అ పడింది అనుపమ.

''చూశావా? ఎప్పుడు చూశా ఎక్కడ చూశావ్?'' అంది భయంగా, కంగారుగా.

ఎందుకంటే... అనుపమ పెళ్లి వ తొలిరాత్రి క్రతువే జరిగింది. ఆమె శోభనం కూడా ఆ ఇంట్లోనే జరిగింది. కొంపదీసి ఈ పిల్ల.. అప్పుడు కిటికీ సందు నుండో చూడలేదు క !

ఒళ్లు జలదరించింది అనుపమ.

''చెప్పు.. ఎక్కడ చూశావ్?''

''ఈ ఇంట్లోనే...'' అంటూ అక్కడ నుండి లేచి బయటకు పరుగెత్తింది పద్మిని.


''ఏయ్ బుజ్జీ.. ఆగవే..'' అంటూ ఆ అమ్మాయి వెంట పడింది ఆమె.

కానీ పద్మిని దొరికితేగా!

''మా ఫ్రెండు రోజీతో అర్జంటుగా ఓ విషయం మాట్లాడాలి'' అంటూ పరుగెత్తి పోయింది.

''ఉస్..'' అంటూ మెట్లమీద చతికిలబడిపోయింది అనుపమ.

ఈ పిల్ల పిల్లకాదు. మాయలమారి దెయ్యం. ఎంత పని చేసింది. ఛీ.ఛీ.. అయినా ఆయన్ని అనాలి. అసలు ఆరోజు తలుపులూ, కిటికీలు అన్నీ సరిగ్గా మూసి




కె. ఈశ్వ

వున్నాయో లేదో చూసుకోవద్దూ?

భర్తమీద ఎక్కడలేని కోపం వచ్చిం మెకు.

'రానీ..పని చెప్తాను' అనుకుంటూ గొణుక్కుంటూ టీవీ ముందుకెళ్లి కూర్చుంది. ఛానెల్ మార్చింది.

ఆ ఛానెల్‌లోనూ ఏదో హిందీ సిని గాలో అదే శోభనం సన్నివేశం. చిర్గ్గా రిమోట్‌తో మరో ఛానెల్‌కి వెళ్లి ఏ. అక్కడా అదే సీను. ఇంకో ఛానెల్ పెట్టింది. అక్కడా అదే సన్నివేశం.

ఒళ్లు మండింది అనుపమకు. ''ఛీ దరిద్రపు టీవీలూ, సినిమాలూనూ, ఛండాలంగా తయారైంది జ కు. సిగ్గుమాలిన సినిమాలూ, బూతు సన్నివేశాలూ..'' అని తిట్టుక టూ టీవీ ఆఫ్ చేసి టీపాయ్ మీద వున్న వార పత్రిక అందుకుంది.

పత్రిక తెరవగానే ఒక శృంగార కథ.

''ఫస్ట్‌నైట్'' ఆ కథ పేరు. చిర్గ్గా త్రికని పక్కన పడేసింది. గదిలోకి వెళ్లి మంచంపై వాలింది.

కాసేపు పక్కపై దొర్లింది. అంతలో మలాకర్ వచ్చాడు. ''ఏంటి ఈ వేళ..ఇక్కడున్నావ్..ఏ దిక్కు మాలిన రియలూ రావడం లేదా?'' అన్నాడు షర్టు విప్పుతూ.

''వుండకేం చేస్తాయి! వాటి బాధ ప లేకే ఇక్కడికొచ్చి పడుకున్నాను'' అంది రుసరుసలు పోతూ.

''ఏమైందేమిటి?'' అంటూ ప్యాం ు విడిచి లుంగీ కట్టుకున్నాడతను.

''పెద్ద ప్రమాదం జరిగింది. చెప్పా టేనే సిగ్గుగా వుంది'' అంది.

''సిగ్గా? సిగ్గు మీకు సహజం కదా! రేగానీ గులాబ్‌జామ్ కావాలని వుంది. ఇస్తావుగా'' అ టూ పక్క మీదికి చేరాడు కమలాకర్.

''గులాబ్‌జామూ లేదూ కలాకంద లేదు. అసలే నా మనసు బాగా లేదు'' అంది కోపంగా.

''నాకు నీ మనసుతో పనేం లేదోయ్. జస్ట్ ఈ గులాబీ పెదవులు, ఆ కలాకం బుగ్గలూ..ఆ లడ్డూల్లాంటి..''

భర్త నోటిని తన అరచేత్తో మూసేసింది అనుపమ.

''ఈ ధ్యాస తప్ప వేరే ధ్యాస లేదాయె మీకు. రోజుకు పదిసార్లు కాదు ఇరవై సార్లయినా మీకు ఆ మిఠాయిల గోలే!''

''వయసు అలాంటిది కదా! కొత్తగా పెళ్లయిన జంట ఇప్పుడు కాక ఇంకెప్పుడు ఎంజాయ్ చెయ్యాలంటావు?''

''అదే..ఆ కక్కుర్తే ఇప్పుడు కొంపముంచింది.'' అంది ఆవిడ..మీదికి రాబోతున్న భర్తని దూరంగా నెట్టేస్తూ.

అతను బిత్తరపోయాడు.

''ఏమిటి? ఏం జరిగింది అనూ? ఎందుకలా వున్నావు?'' అన్నాడు గాభరాగా.

వెంటనే జరిగిందంతా చెప్పింది అనుపమ.

అతను దీర్ఘాలోచనలో పడ్డాడు. ''అంతపని జరిగిందా? ఆ రాత్రి ఆ తొలిరాత్రి విశేషాలన్నీ తన ఫ్రెండ్స్ అందరికీ చెబుతుందేమో! ఇప్పుడు దాన్ని లాగైనా మన కంట్రోల్‌లోకి తెచ్చుకోవాలి'' అన్నాడతను ఆందోళనగా.

''ఏదో ఒకటి చేయక తప్పదు. అది ఆ ఎదురింటి గీత ఇంటికి వెళ్లింది''

వెంటనే బయటకు వెళ్లాడతను. పద్మిని, గీత కలిసి ఓ చెట్టు కింద కూర్చుని ఏదో గుసగుసగా మాట్లాడుకుంటున్నారు.

## నగ్మా మూడు ముక్కలు

అంటే మూడు ముక్కలాట అని మిస్సండర్‌స్టాండ్ చేస్కోవద్దు. తన చెల్లెలికి మూడు ముక్కల రహస్యమొకటి చెప్పిందీ అరేబియన్ హార్స్ నగ్మా.

- మగాళ్లను నమ్మకు. నమ్మినట్టు నటించు (అవసరమైన పక్షంలో)
- ప్రేమ కబుర్లకు దూరంగా వుండు.
- హీరోలతో డిస్టెన్స్ మెయింటెయిన్ చేయి.

ఓన్ ఎక్స్‌పీరియన్స్‌తో చెప్తే మేం కాదంటామా?)

-ప్రియ



కమలాకర్‌ని చూడగానే మాటలాపేసి ఏంటన్నట్టు చూసింది పద్మిని. ఆ ఇద్దరూ తనని చూసి నవ్వుకుంటున్నట్టుగా అనిపించి కమలాకర్ ముఖం సిగ్గుతో ఎర్రబడింది.

''బుజ్జీ..నీతో పనుంది.. రా..'' అన్నాడు.

''నాతో ఏం పని అంకుల్? నేను కొంచెం ముఖ్యమైన విషయం మాట్లాడుతున్నా'' అంది.

''ఏంటా ముఖ్యమైన విషయం?''

''ఫస్ట్ నైట్ గురించి..'' అంటూ ఏదో చెప్పబోయింది.

ఒక్క గెంతులో పద్మిని ఎదుటకి చేరి, ఆ పిల్ల చేయి పట్టుకుని, ''అవన్నీ తరువాత. నీకు మంచి బహుమతి ఇస్తా రా'' అంటూ లాక్కెళ్లాడు.

''ఏంటి? అంత ఇండీసెంట్‌గా బిహేవ్ చేశావు? గీత ముందు నా ప్రిస్టేజి ఏమయిపోయిందో ఆలోచించావా?'' గయ్యిమంది పద్మిని.

''సారీ బుజ్జీ..తప్పలేదు. అవునూ నీ పుట్టిన రోజు ఎప్పుడు?'' అని అడిగాడు.

''అదా? ఈ నెల ఇరవయ్యో తేదీ. ఏం?''

''ఈరోజు అయిదో తేదీ. ఈసారి నీ పుట్టినరోజు బ్రహ్మాండంగా

చేయాలని ప్లాన్ వేస్తున్నాం అంటే, నేనూ కలిసి. మమ్మీ, డాడీ వూరెళ్లారు కదా! వాళ్లు రాకముందే అన్నీ ఆలోచించుకుంటే వాళ్లని సర్‌ప్రైజు చేయ వచ్చు. ఏమంటావ్?''

''అవునవును. అది సరే నా బర్త్‌డే పై మీకెందుకంత ఇంట్రెస్టు?'' అంది అనుమానంగా. ''వాటే గాళ్... ఏమీ తెలీనట్టు మాట్లాడుతోంది. ఈ ఇంట్లో నువ్వేగా స్టార్‌వి. అందుకే ఈ పార్టీ'' నవ్వాడు.

''అలాగా..సరే మీ ఇష్టం. నా పుట్టిన రోజుకి కనీసం వంద మంది ఫ్రెండ్స్‌నైనా పిలవాలి''

ఈ మాట వినగానే అనుపమకి గుండెల్లో రాయిపడినట్టయింది. ఈ పిల్ల పెద్ద లిస్టే మొదలుపెట్టింది. అంటే కొంప కొల్లేరవటం ఖాయం. ఇంతకీ అసలు కండీషన్ చెప్పాలిగా.. అనుకుంది.

''అది సరే బుజ్జీ..నీ బర్త్‌డే పార్టీ ఈ కాలనీలో ఎవరూ చేయనంత గొప్పగా చేస్తాం. కానీ నువ్వు ఒక్క కండీషన్‌కి ఒప్పుకోవాలి'' అంది.

''కండిషనా? ఏంటది?'' అంది.

''అదీ..నువ్వు ఈ ఇంట్లో చూసిన తొలిరాత్రి.. అదే ఫస్ట్‌నైట్ గురించి ఇంకెప్పుడూ ఎవరితోనూ చెప్పకూడదు. ఓకే?'' అంది అనుపమ.

విచిత్రంగా చూసింది పద్మిని. ''ఎందుకూ?'' అంది.

''ఎందుకో ఒకందుకు. చెప్పిన మాట వినరాదూ?'' అన్నాడు కమలాకర్ విసుగ్గా.

అతన్ని ఎగాదిగా చూసి ''విను ఫో'' అంది అక్కడి నుంచి వెళ్లబోతూ.

''నీకు దణ్ణం తల్లోయ్..సారీ..చెప్పిన మాట వినమ్మా..'' అన్నాడు వేడుకుంటూ.

''అలాగే''

''సరే వందమంది నీ ఫ్రెండ్సుని పిలుద్దాం. మనిషికి రెండు చాక్‌లెట్లు ఇద్దాం.''

''రెండా? పదివ్వాలి''

''అలాగే..అంటే వెయ్యి చాక్‌లెట్లు..సరే..ఇంకా?''

''కూల్‌డ్రింక్స్ మనిషికొకటి..''

''వంద కూల్‌డ్రింకన్నమాట..వెయ్యి రూపాయలు..ఇంకా?''

''పెద్ద కేక్ చేయించాలి''

''అవును. వంద ముక్కలు రావొద్దూ?''

''ఇంకా డెకొరేషన్..''

''అవన్నీ మేం చూసుకుంటాం. సరేనా? కానీ ఆ మాట మాత్రం మరచి పోవద్దు'' అన్నారు వాళ్లిద్దరూ.

''ఏ మాట? ఓహో ఫస్ట్ నైటా? అలాగే'' అని నవ్వుకుంటూ ఈ వార్త తన ఫ్రెండ్స్ అందరితో చెప్పుకోవాలని బయటకు పరుగులు తీసింది పద్మిని.

''హమ్మయ్య'' అనుకున్నారు వాళ్లు.

★ ★ ★

పుట్టినరోజు పార్టీ అత్యంత వైభవంగా జరిగిపోయింది. కమలాకర్‌కి మూడువేల రూపాయలు వదిలాయి.

పద్మిని తల్లి సుశీల, తండ్రి బాలాజీకి- ఆశ్చర్యంగా కమలాకర్ దంపతులకు తమ కూతురిపై అంత ప్రేమ ఎందుకు పుట్టుకొచ్చిందో అర్థం కాలేదు.

ఈ సంఘటన జరిగి రెండు నెలలయింది.

ఒకరోజు కమలాకర్, అనుపమలు ఒక పెళ్లికి వెళ్లి నడుచుకుంటూ ఇంటికి చేరారు. ఆ పెళ్లి జరిగింది అక్కడికి దగ్గరగా వున్న కాలనీలోనే. స్కూటర్ రిపేర్లో వుండడంతో నడవాల్సి వచ్చింది. అయితే సుశీల, బాలాజీ మాత్రం ఎవరో బంధువుకి ఆరోగ్యం బాగా లేదంటే వెళ్లారు.

ఇంటిగేటు దగ్గరగా వేసి వుంది. బాగా అలసిపోయి వుండడంతో ఇద్దరూ మౌనంగా గేటు తీసుకుని లోనికి వచ్చారు.

ఇంట్లో ఎవరూ లేనందున ఇల్లు తాళం వేసి వుంది. తాళం చెవి పక్కింటి వాళ్ల ఇంట్లో ఇచ్చి వెళ్లారు సుశీల దంపతులు.

పక్కింటికీ, ఈ ఇంటికీ గోడే అడ్డు.

గోడ దగ్గరకు వెళ్లి తాళం చెవి అడుగుదామని ముందుకెళ్లబోతూ సడెన్‌గా ఆగిపోయింది అనుపమ.

నోటికి చూపుడు వేలు అడ్డుపెట్టి ''ష్'' అన్నట్టు సైగ చేసింది వెనక వస్తున్న భర్తకి. ఆ గోడకి అవతల మేడమెట్లున్నాయి. పద్మిని స్కూల్ నుంచి వచ్చినట్లుంది. తన ఫ్రెండ్స్‌తో బాతాఖానీ కొడుతోంది.

''రాత్రి సినిమాలో కూడా ఫస్ట్ నైట్ చూపించారు. చూశారా?'' అని అడుగుతోంది పద్మిని వాళ్లని.

''ఊహు..'' అన్నారు వాళ్లు.

''మీరు వట్టి వెర్రి దద్దమ్మలు. ఫస్ట్‌నైట్ గురించి నాకంతా తెలుసు. కానీ మా అంకుల్, ఆంటీ చెప్పొద్దన్నారు''

''అబ్బ ప్లీజ్ చెప్పవే..మాకు తెలుసుకోవాలని వుంది'' అని బతిమలాడారు మిగతావాళ్లు.

''ఫస్ట్ నైట్ నేను చూశాను. ఎవరిదో తెలుసా? మా అంకుల్, ఆంటీలదే''

''ఆ..?'' అంటూ నోళ్లు వెళ్లబెట్టారు వాళ్లు.

అనుపమ ఆవేశంతో ముందుకు వెళ్లబోయింది. కానీ కమలాకర్ భార్య చేయి పట్టి ''ఆగు'' అన్నట్టు సైగ చేశాడు.

''కిటికీ సందులో నుండి చూశాను. వాళ్లిద్దరూ లోపలేం చేశారో తెల్సా? ఆంటీ పాలగ్లాసు బల్లమీద పెట్టింది''


''తర్వాత?''

''ఆ తర్వాత ఏదో జరుగుతుందనుకున్నా. ఏం జరిగిందో తెల్సా? మా అంకుల్ జేబులో నుండి ఏవో కాగితాలు బయటకు తీశాడు. ఆంటీ పక్కనే కూర్చుంది. రంగనాథం యాభై రూపాయలు, పుల్లయ్య వంద రూపాయలు, ఎల్లయ్య ఇరవై, రత్తయ్య ముప్ఫయ్..అలా లిస్టు చదివాడు అంకుల్..''

''ఏంటవి?'' అన్నారు వాళ్లు.

''కట్నాలు. పెళ్లికి చుట్టాలిచ్చిన కట్నాలు. అలా ఓ అరగంట చదివాక, ఇంకో లిస్టు చదివాడు. అంతా అయ్యాక వాళ్లిద్దరికీ పెద్ద గొడవైంది. ''మా చుట్టాలే మంచి వాళ్లు. మొత్తం పదివేలు కట్నాలు చదివించారు. మీ చుట్టాలు పిసినారి వాళ్లు. అయిదు వేలు కూడా చదివించలేదు'' అన్నాడు అంకుల్.

''మా కట్నాల సంగతి మీకెందుకసలు? వెయ్యి మంది వచ్చి ముప్ఫయ్ వేల తిండి తిన్నారు మీ వాళ్లు. మా వాళ్లు వంద మంది కూడా లేరు. అంతా మా పిన్నికూతురు పెళ్లికెళ్లారు అంది ఆంటీ. అలా వాళ్లిద్దరూ పోట్లాడుకుంటూనే వున్నారు. నాకు నిద్రొచ్చి వెళ్లి పడుకున్నాను'' అంటూ ముగించింది పద్మిని.



''అంటే తొలిరాత్రి కట్నాల లెక్కలు చూసుకుంటారన్నమాట'' అన్నారు ఆ పిల్లలు.

కమలాకర్ మొహంలో నెత్తురు చుక్క లేదు. గాలి తీసిన బెలూన్లా అయిపోయాడు. అతని మొహం వాడిపోయింది. అనుపమ మాత్రం నవ్వాపుకోలేకపోయింది.

☆